క్లుప్తంగా

ఘనంగా కన్యకా పూజ



ప్రత్యేక అలంకరణలో వాసవీమాత

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరిదేవి ఆలయంలో ఆదివారం 102 మంది చిన్నారులకు వాసవీ దీక్షా బృందం ఆధ్వర్యంలో ఘనంగా కన్యక పూజ నిర్వహించారు. అమ్మవారి స్వరూపాలుగా 9 ఏళ్లలోపు బాలికలను పూజించి వాయనాలు ఇచ్చారు. అలాగే ఉదయం శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరిదేవి అమ్మవారికి విశేష పూజాకార్యక్రమాలను నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు.

ముగ్గురిపై కేసు నమోదు

అట్లూరు: మండల పరిదిలోని దేవనగర్‌కు చెందిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రామకృష్ణ తెలిపారు. ఆయన వివరాల మేరకు దేవనగర్‌కు గణేష్, హర్ష, బర్ధబోషబాబు అదే గ్రామానికి చెందిన పెద్దేటి శింగరయ్యపై దాడి యత్నించారని తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు శనివారం రాత్రి కేసు నమోదు చేశామని తెలిపారు.

జీపు జాతాను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న సీపీఎం పట్టణ కార్యదర్శి సత్యనారాయణ

ప్రొద్దుటూరు రూరల్ : కడప ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంపై రాష్ట్ర వ్యాప్తంగా సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జీపు జాతా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ పట్టణ కార్యదర్శి సత్యనారాయణ పేర్కొన్నారు. స్థానిక సీపీఎం కార్యాయలంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈనెల 30న నంద్యాలలో ప్రారంభమై సాయంత్రం 7 గంటలకు ప్రొద్దుటూరు పాతబస్టాండ్‌లో సభ ఏర్పాటు శామన్నారు. ప్రొద్దుటూరు ప్రజానికం, వ్యాపారులు, నిరుద్యోగులు జీపుజాతా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు ఎం.బాబు, ఓబయ్య, డీవైఎఫ్‌ఐ కార్యదర్శి విశ్వనాథ్, చిన్న పాల్గొన్నారు.

వైఫల్యాలను వివరిస్తాం



జి. నాగిరెడ్డి

ఖాజీపేట: కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం చేస్తామని వైఎస్సార్‌సీపీ మైదుకూరు నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షుడు జి.నాగిరెడ్డి అన్నారు. విలేకరులతో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు గడచినా రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదన్నారు. వరి పంట దిగుబడులను ప్రభుత్వం కొనకపోవడంతో ధర లేక రైతు నష్టపోతున్నారన్నారు.

నివాళి



వెంకటేష్ మృతదేహం వద్ద నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరురూరల్ : మండలంలోని సోములవారిపల్లె గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకుడు బడుగు వెంకటేష్ ఆదివారం గుండె జబ్బుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్, నాలుగో వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబుళరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు గోటూరు వెంకటేష్, సెల్ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారులకు మెరుగైన సేవలే లక్ష్యం



మేరీషర్మిళరాణి

బద్వేలు అర్బన్ : పట్టణంలో విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో పనిచేస్తామని ఏఈఈ కె.మేరీషర్మిళరాణి తెలిపారు. ఏపీఎస్పీడీసీఎల్ బద్వేలు పట్టణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా కె.మేరీషర్మిళరాణి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. పోరుమామిళ్ల ఎస్పీఎం కార్యాలయంలో జూనియర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న ఈమె పదోన్నతిపై బద్వేలు ఏఈఈగా నియమితులయ్యారు.

మాడుగులకు పద్మశ్రీ ప్రకటించడం హర్షణీయం

ప్రొద్దుటూరు కల్చరల్ : అవధాని డాక్టర్ మాడుగుల నాగఫణిశర్మకు ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించి సత్కరించడం హర్షణీయమని జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం ఒక ప్రకటనలో తెలిపారు. అవధాన సాహిత్య చరిత్రలో నాగఫణిశర్మ అవధానంలో అనేక రికార్డులను సృష్టించారని తెలిపారు.

రాజ్యాంగం విలసిల్లేలా.. ప్రజాస్వామ్యం పరిఢవిల్లేలా..

- రెపరెపలాడిన మువ్వన్నెల జెండా
- ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



బద్వేలు అర్బన్: దేశనాయకుల చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సుధ



ఖాజీపేట: జాతీయ జెండాతో మానవహారంగా ఏర్పడ్డ విద్యార్థులు



ప్రొద్దుటూరు : మున్సిపల్ కార్యాలయంలో..

బద్వేలు అర్బన్ : రాజ్యాంగాన్ని అమలులోకి తెచ్చి ప్రజాస్వామ్య దేశంగా ప్రపంచ ఖ్యాతిని పొందిన భారతావనిలో ఈ ముఖ్య దినాన్నే గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నారు. పట్టణంలోని పలు పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతిపిత మహాత్మాగాంధీ, డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ చిత్రపటాలకు ఎమ్మెల్యే డాక్టర్ సుధ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంతో విశిష్టత ఉన్న భారత రాజ్యాంగ ఔనత్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వి.వి.నరసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్‌లు గోపాలస్వామి, ఆర్.వి.సాయిక్రిష్ణ, జెడ్పీటీసీ చిన్నపోలిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు సుందర్‌రామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ యద్దారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలిరెడ్డి, పుత్తాశ్రీరాములు, జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్‌బాబు, జిల్లా కార్యదర్శి తోటనాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ఆర్డీఓ కార్యాలయంలో..

స్థానిక రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్డీఓ ఎ.చంద్రమోహన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్‌లో..

ప్రొద్దుటూరు కల్చరల్ : పట్టణంలోని పలు పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, స్వచ్ఛంద సేవాసంస్థలు, వ్యాపార సంస్థల కార్యాలయాల్లో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ మైదానంలో డిఫెన్స్ ఎక్స్ సర్వీస్‌మెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అసోసియేషన్ ప్రెసిడెంట్ బాలవీరారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. వైస్ ప్రెసిడెంట్ వీరయ్య, జనరల్ సెక్రటరీ, ట్రెజరర్ సాంబశివారెడ్డి, శంకర్, నెల్సన్, ఎల్లయ్య, మోహన్, దస్తగిరి, హుసేన్‌వల్లి మాజీ సైనికులు పాల్గొన్నారు.

- స్థానిక ప్రెస్‌క్లబ్‌లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా మాజీ నాయక్ ఎం.అశోక్‌రెడ్డి, మాజీహవల్దార్ ఏర్ల సురేష్ జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రింట్, ఎల్రక్టానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు. సాయిరాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కళాశాల చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి జెండాను ఎగురవేశారు.

స్థానిక జిల్లా ఆస్పత్రిలో క్రిస్టీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా 150 మంది రోగులకు ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.జయరాజు పండ్లు పంపిణీ చేశారు. రామేశ్వరం బాలబాలికల గ్రంథాలయంలో నిర్వహించిన వేడుకల్లో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు రాజశేఖరరాజు, గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రాం సాహెబ్, రవిబాబు, శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు

ప్రొద్దుటూరు మండలానికి చెందిన ముగ్గురు ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ప్రశంసా ప్రతాలు అందుకున్నారు. ఆదివారం కడప పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో జరిగిన గణతంత్రదినోత్సవ వేడుకల్లో వారు చేసిన సేవా కార్యక్రమాలకు గాను కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్, జేసీ అతిథి సింగ్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ప్రశంసాపత్రాలను అందుకున్నారు. కల్లూరు జిల్లాపరిషత్ హైస్కూల్‌కు చెందిన భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు కేవీ విజయమోహన్‌రెడ్డి, ఎస్‌వీవీ బాయ్స్ హైస్కూల్ గణిత ఉపాధ్యాయుడు అట్లా నరసింహారెడ్డి, తాళ్లమాపురం జిల్లాపరిషత్ హైస్కూల్‌కు చెందిన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు డీవీ సుబ్బానాయుడు ఉత్తమ ఉపాధ్యాయులుగా ప్రశంసా ప్రతాలను అందుకున్నారు.

ఎస్పీజీ చర్చిలో రిపబ్లిక్ డే వేడుకలు

స్థానిక మైదుకూరు రోడ్డులోని ఎస్పీజీ–1 చర్చిలో ఆదివారం పాస్టర్లు రెవరెండ్ అబ్రహం ప్రేమ్ చందు, రంజిత్ ఆధ్వర్యంలో 76వ రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను పాస్టర్ అబ్రహం ప్రేమ్ చందు ఆవిష్కరించి జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

అట్లూరు: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలను నిర్వహించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణంలో ఎస్‌ఐ రామకృష్ణయ్య,తహసీల్దారు కార్యాలయం ఎదుట తహసీల్దారు సుబ్బలక్షుమ్మ, ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో ఎంపీడీఓ భాస్కర్‌బాబు మువ్వన్నెల జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ తహసీల్దారు శిరీషా, ఆర్‌ఐ రమణ, రెవెన్యూ, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగులకు వీల్ చైర్, ఊతకర్రలు పంపిణీ

ప్రొద్దుటూరు : స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో ఏపీ మదర్ థెరిసా దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం గణతంత్ర దినోత్సవ సందర్భంగా దివ్యాంగులకు వీల్ చైర్లు, ఊతకర్రలు కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్య్రం కోసం ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను అర్పించారని కొనియాడారు. ఏపీ మదర్ థెరిసా దివ్యాంగుల సేవా సమితి అధ్యక్షుడు షాకీర్ హుస్సేన్, వెంకటలక్ష్మి, ఆసిఫ్, రుక్మిణమ్మ, హనుమంతు, పి.కంబగిరి, రాముడు పాల్గొన్నారు.

శ్రీకృష్ణగీతాశ్రమంలో..

స్థానిక శ్రీకృష్ణగీతాశ్రమంలో ఉన్న శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ఆదివారం ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ బృందం ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ అరకటవేముల హరినారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కళాశాల కోఆర్డినేటర్ గౌరీశంకర్, ప్రిన్సిపాల్ ముస్తఫా, నరసింహా, నరేష్, పృథ్వీనారాయణ, సలీం పాల్గొన్నారు.

రాజ్యాంగ హక్కుల కోసం పోరాడాలి

రాజ్యాంగ హక్కుల కోసం పోరాడాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బి.రామయ్య పిలుపునిచ్చారు. మండలంలోని పెన్నానగర్‌లోని సీపీఐ కార్యాలయంలో ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురువేసి వందనం చేశారు. సీపీఐ ఏరియా కార్యదర్శి సుబ్బరాయుడు, సమితి సభ్యులు ధనిరెడ్డి శివారెడ్డి, రామకృష్ణ, మచ్చా శ్రీను, చంద్రశేఖర్, ప్రమీల, హరి, ఎల్లయ్య, ఏఐవైఎఫ్ పట్టణ నాయకులు దస్తగిరి, సురేష్ కుమార్, హర్షవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్థానిక పుట్టపర్తి సెంటర్‌లో ఉన్న 100 అడుగుల స్థూపంపై జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. అలాగే మున్సిపల్ గాంధీ పార్కులో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగురువేసి వందనం చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

కలసపాడు మండలంలో..

కలసపాడు : మండలంలోగణతంత్రవేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పోలీసుస్టేషన్‌లో ఎస్‌ఐ ఘనమద్దిలేటి, మాజీ సైనిక ఉద్యోగుల కార్యాలయంలో సైనికాధికారి కె.వెంకటరామిరెడ్డి, సెయింట్ ఆంటోనీస్ పాఠశాలలో కరస్పాండెంట్ చిత్తారాజశేఖర్‌రెడ్డి, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు మధురవాణి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ మహబూబ్‌బీ, వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సగిలి సుదర్శన్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే స్థానిక ఆర్టీసీ బస్టాండు వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద దళిత నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1990–91 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు రూ.35 వేలు విలువ గల మైక్‌సెట్‌ను ఇన్‌చార్జి హెచ్‌ఎం పెద్దిరెడ్డి రమణారెడ్డికి వితరణగా అందజేశారు.

బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు అందుకున్న సర్వేయర్

మండలంలోని కలసపాడు విలేజ్ సర్వేయర్‌గా పనిచేస్తూ డిప్యుటేషన్‌పై కడప సర్వేయర్‌గా పనిచేస్తున్న కలసపాడు గ్రామానికి చెందిన అరుణ్‌ప్రకాష్ బెస్ట్ ఎంప్లాయ్ అవార్డును అందుకున్నారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ చేతులమీదుగా అవార్డుతో పాటు ప్రశంసాపత్రం అందుకున్నారు.

బ్రహ్మంగారిమఠం: 76వ ఘణతంత్ర ఏడుకలు మండలంలో వివిధశాఖల అధికారులు ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తాహసీల్దార్ దామోదరరెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ వెంగమునిరెడ్డి, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ చంద్రశేఖర్, వివిధ శాఖలకు చెందిన కార్యాలయాల్లో అధికారులు త్రివర్ణ పథాకాలను ఎగురవేశారు.

ఖాజీపేట ఋమండలంలో..

ఖాజీపేట: మండలవ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ దివిజాసంపతి, తాహసీల్దార్ కార్యాలయంలో తాహసీల్దార్ మహబూబ్ బాషా జెండా ఆవిష్కరించారు. అలాగే ఖాజీపేట బస్టాండ్ కూడలిలో సాయితేజా స్కూల్ విద్యార్థులు భారీ జాతియ జెండాను పాఠశాల నుంచి గాంధీ విగ్రహం వరకు ఊరేగింపు నిర్వహించారు. జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థుల ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ మోహన్ జాతీయ జెండాకు వందనం చేశారు.

అవార్డులు ప్రదానం

ప్రతి కూల పరిస్థితుల్లో కూడా పంటలు సాగు చేసి మంచి దిగుబడి సాధించిన గంగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మిడుతూరు, తుడుమలదిన్నె గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న జమాలమ్మ, హరితకు ఉత్తమ సేవా అవార్డులను జేడీ నాగేశ్వరరావు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ నాగార్జున, సిబ్బంది పాల్గొన్నారు.

రాజుపాళెం : 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం రాజుపాళెం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాల్లో వద్ద మండల ఇన్‌చార్జి ఎంపీపీ నారాయణరెడ్డి, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ వెంకటరమణ, ఏఓ కార్యాలయం వద్ద ఏఓ శివరామ కృష్ణారెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. ఆయా గ్రామాల్లోని గ్రామ సచివాలయాల్లో పంచాయితీ కార్యదర్శులు, పాఠశాలల్లో హెచ్‌ఎంలు జాతీయ జెండాను ఎగరవేశారు. డిప్యూటీ తహసీల్దార్ మనోహర్ రెడ్డి, ఏపీఓ లక్ష్మినారాయణ, ఆర్‌ఐ హుసేన్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ మస్తాన్ వల్లి, వీఆర్‌ఓలు, టిఏలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో పాలు పంచుకుందాం

ప్రొద్దుటూరు క్రైం : దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలని జిల్లా ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆనంద్‌బాబు తెలిపారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆస్పత్రి ఆవరణంలో జాతీయ జెండాను ఎగురేశారు. అనంతరం మంచి రోగులకు విశిష్ట సేవలు అందించిన వైద్యులు, స్టాఫ్ నర్సులు, ఎంఎన్‌ఓలు, ఎఫ్ఎన్‌ఓలు, అడ్మినిస్ట్రేటివ్ అధికారులు, తదితరులు 36 మందికి మెడికల్ సూపరింటెండెంట్ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, స్టాఫ్ నర్సులు, అన్ని విభాగాల సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో..

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రొద్దుటూరు తాలుకా స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఇలియాజ్ బాషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో 72 మంది రక్తదానం చేశారు. సంఘం కార్యదర్శి బోగబాల వీరయ్య, క్యాషియర్ మౌలాలి, గౌరవాధ్యక్షుడు మున్నా, అమీర్, మహమ్మద్‌ఆలీ, కమిటి సభ్యులు, స్టార్ ఫౌండేషన్ పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు రూరల్ : మండలంలోని కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసులు జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ బీఏ వరప్రసాద్, ఆప్తాలమిక్ ఆఫీసర్ తేజ, ఫార్మసిస్టు శ్రీధర్, స్టాఫ్ నర్సులు లక్ష్మణ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు

పోరుమామిళ్ల: సీపీఐ ఆధ్వర్యంలో తిరుపతిరెడ్డినగర్‌లో 76 వ గణతంత్ర వేడుకలు ఆదివారం నిర్వహించారు. ఎందరో మహానుభావుల ప్రాణత్యాగం, పోరాటాలతో స్వాతంత్య్రం సాధించుకున్నామని సీపీఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

- పట్టణంలోని శ్రీ వైష్ణవి పాఠశాలలో ఆదివారం గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రామకృష్ణ, ప్రిన్సిపాల్ కల్యాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గోపవరం మండలంలో..

గోపవరం : 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు త్రిభువన్‌రెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రామనాధరెడ్డి, బద్వేలు రూరల్ పోలీసుస్టేషన్‌లో ఎస్‌ఐ శ్రీకాంత్, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓలు చెన్నయ్య, రఘురాములు, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు.

కాశినాయన మండలంలో..

కాశినాయన : మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నల్లేరుపోలమ్మ, ఎంపీడీఓ మైథిలి, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు వెంకటసుబ్బయ్య త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు వెంకటసుబ్బయ్యఆచారి, ఈఓపీఆర్‌డీ ముజఫర్‌రహీమ్‌తో పాటు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

బి.కోడూరు : మండలంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ సచివాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ భాస్కర్ రావు, జెడ్పీటీసీ ఎస్.దావీదు, ఎంపీపీ కోడూరు చెన్నమ్మ, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు మధునాయక్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు డాక్టర్ వినీత్‌కుమార్‌రాజు, డాక్టర్ ఉదయ్‌కిరణ్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు.

చాపాడు మండలంలో..

చాపాడు: మండల వ్యాప్తంగా ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దారు రమాకుమారి జాతీయ ఎగుర వేయడంతో పాటు శాంతి సందేశం అందించేలా పావురాలను ఆకాశంలోకి వదిలారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ లక్షుమయ్య ముఖ్య అతిథిగా హాజరు కాగా ఎంపీడీఓ వీర కిషోర్ జెండా ఎగురవేశారు. చాపాడు పోలీసుస్టేషన్‌లో ఎస్‌ఐ చిన్నపెద్దయ్య, ఎమ్మార్సీ వద్ద ఎంఈఓ రవిశంకర్, అన్ని గ్రామ సచివాలయాల వద్ద ఆయా గ్రామాల సర్పంచ్‌లు, గ్రంథాలయం వద్ద గ్రంథాలయ అధికారి జెండాను ఎగురవేసి, గణతంత్ర విశిష్టతను తెలియజేశారు.

మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో..

మైదుకూరు: మైదుకూరు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర ఆధ్వర్యంలో ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేసిన చైర్మన్ చంద్ర, కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డితో కలసి గౌరవ వందనం చేశారు. అనంతరం అంబేడ్కర్, గాంధీ చిత్ర పటాల వద్ద నివాళులర్పించారు. స్వేచ్ఛకు ప్రతీకగా పావురాన్ని ఎగురవేశారు. మున్సిపల్ మేనేజర్ పరమేశ్వరరెడ్డి, కౌన్సిలర్లు వెంకటసుబ్బన్న, వెంకటేష్, లక్ష్మీప్రసన్న, మహబూబ్ బీ, షేక్ గౌసియా, సుబ్బారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు గౌస్, ఎంఆర్ఎఫ్ సుబ్బయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు భరత్‌కుమార్‌రెడ్డి, పిల్లి నాగన్న, షరీఫ్ పాల్గొన్నారు.

మైదుకూరులో..

మైదుకూరులో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగుర వేసి గౌరవ వందనం చేశారు. స్థానికప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.నారాయణరెడ్డి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం రంగోలి, పెయింటింగ్, వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

దువ్వూరు(చాపాడు): దువ్వూరు మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డితో కలసి ఎంపీడీఓ రామకృష్ణ జాతీయ ఎండా ఎగురవేశారు. ఇదే క్రమంలో మండల రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దారు అక్బల్ బాషా జెండా ఎగురవేశారు.



ప్రొద్దుటూరు కల్చరల్ : జాతీయ జెండాను ఎగురవేస్తున్న బాలవీరారెడ్డి, మాజీ సైనికులు



కలసపాడు జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు మైక్‌సెట్‌ను అందజేస్తున్న పూర్వ విద్యార్థులు



అట్లూరు: జాతీయ జెండాకు వందనం చేస్తున్న తహసీల్దారు సుబ్బలక్షుమ్మ



కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ ప్రశంసా ప్రతం అందుకుంటున్న విజయమోహన్‌రెడ్డి



ప్రొద్దుటూరు క్రైం : హెడ్‌నర్స్ కళావతికి ప్రశంసా పత్రం అందజేస్తున్న సూపరింటెండెంట్ ఆనంద్‌బాబు



ప్రొద్దుటూరు రూరల్ : జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న డాక్టర్ శ్రీనివాసులు



ప్రొద్దుటూరు: శ్రీ కృష్ణ గీతాశ్రమంలో..



కాశినాయన : మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ



ఖాజీపేట: జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ దివిజా సంపతి



రాజుపాళెం: తహసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ వెంకటేశ్వర్లు



చాపాడులో పావురాన్ని వదులుతున్న తహసీల్దారు రమాకుమారి



పోరుమామిళ్లలో..



మైదుకూరు: విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

పార్టీకి పూర్వ వైభవం తెస్తాం



మాజీ ఎమ్మెల్యే రాచమల్లును సన్మానిస్తున్న షేక్ అక్బర్

ప్రొద్దుటూరు : వైఎస్సార్‌సీపీకి పూర్వ వైభవం తెస్తామని ఆ పార్టీ ప్రొద్దుటూరు నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు ద్వార్శల గురునాథరెడ్డి ప్రకటించారు. ఇటీవల ప్రొద్దుటూరు నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడిగా గురునాథరెడ్డిని నియమించారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఆయన వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా గురుణాథరెడ్డి మాజీ ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం ఇచ్చి, కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

రాచమల్లుకు సన్మానం

ప్రొద్దుటూరు నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షుడు, మాజీ జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు షేక్ అక్బర్, మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాదరెడ్డిని ఆదివారం కలిశారు. తనను నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా నియమించినందుకు మాజీ ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువా కప్పి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శేఖర్ యాదవ్, సోములవారిపల్లె ఎంపీటీసీ మహబూబ్ బాషా పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

– తీవ్రంగా గాయపడిన యువకుడు

గోపవరం : మండలంలోని నెల్లూరు – ముంబై (ఎన్‌హెచ్–67) జాతీయ రహదారిపై ఆదివారం ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. శ్రీనివాసపురం పెట్రోలు బంకులో పని చేస్తున్న బద్వేలు మున్సిపాలిటీ బంకపాలెంకు చెందిన శరత్ శ్రీనివాసపురం నుంచి బద్వేలుకు ద్విచక్ర వాహనంలో వెళుతుండగా ఎదురుగా వస్తున్న కడప – నెల్లూరు ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతనిని బద్వేలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించారు.

'ఏపీజీబీ' తరలింపు లేదని ప్రకటన చేయాలి

చాపాడు: ఏపీజీబీ ప్రధాన కార్యాలయాన్ని కడప నుంచి తరలించకుండా ఆపే విషయాన్ని పరిశీలిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని, అయితే ఈ విషయంపై ప్రభుత్వం ప్రకటన చేయాలని సేవ్ పబ్లిక్ సెక్టార్ కన్వీనర్ రఘునాథరెడ్డి ఆదివారం కోరారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు నరసింహారెడ్డి పాల్గొన్నారు.

కేసులు ఎత్తివేయాలి

కాశినాయన: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉపాధ్యాయులపై కేసులు ఎత్తి వేస్తామని ఇచ్చిన హామీ అమలు చేయాలని ఎస్టీయూ కన్వీనర్ సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు.